VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 26 ఏప్రిల్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 292

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో..

## మమత, మోడీ.. ఇద్దరూ ఇద్దరే

ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



2లో..

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు

ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

## తొలి ప్రైవేటు ఆర్బిటల్
# రాకెట్ విక్రమ్-1



స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు.

ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని... 2047 నాటికి అంతర్జాతీయ నాయకత్వ స్థానానికి చేరడమే లక్ష్యమని అందుకు తగ్గ విధానాలను తమ ప్రభుత్వం రూపొందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్పేస్-టెక్ అంకురం స్కైరూట్ దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగాన్ని జూన్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో రాకెట్ ఫ్లైట్ హార్డ్‌వేర్‌ను హైదరాబాద్‌లోని సంస్థ మ్యాక్స్-క్యూ క్యాంపస్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రానికి పంపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శనివారం జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి స్కైరూట్ బృందాన్ని అభినందిస్తూ... రాకెట్ రూపకల్పన, అభివృద్ధి పూర్తిగా హైదరాబాద్‌లోనే జరగడం ఎంతో గర్వకారణమన్నారు. 2022లో తొలి రాకెట్‌ను ప్రయోగించిన ఈ సంస్థ, ఇంత తక్కువ సమయంలోనే ఉపగ్రహాల ప్రయోగ స్థాయికి చేరడం అద్భుత విజయమని కొనియాడారు. ఇంజినీరింగ్ ఎగుమతుల్లో వృద్ధి 'కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2023-24, 2024-25 మధ్య ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతుల్లో తెలంగాణ దేశంలోనే అత్యధికంగా 117.9% వృద్ధి నమోదు చేసింది. విమాన విడిభాగాలు, రక్షణ పరికరాల ఎగుమతులే ఈ వృద్ధికి ప్రధాన కారణం. బలమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్య పర్యావరణ వ్యవస్థ ద్వారా స్కైరూట్ లాంటి సంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ(వైఐఎస్‌యూ), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ)ల ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాలల ఉన్నతీకరణ చెపట్టింది. కోర్సుల సిలబస్ పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా, అంతటా ఒకేలా ఉండేలా ఏటీసీలతోపాటు, పాలిటెక్నిక్ కళాశాలలను సైతం స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురానున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నా, ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు.







## అజారుద్దీన్, కోదండ రామ్‌లకు
# ఊరట

హైదరాబాద్: గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

## కేసీఆర్‌కు హృదయమే లేకుంటే
# తెలంగాణ వచ్చేదా!



జగిత్యాల: కేసీఆర్ మరమనిషి కాదని, మనసున్న మనిషి అని మాజీ మంత్రి, భారాస ప్రధాన కార్యదర్శి టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ ఏర్పాటు చేసుకునేందుకు ప్రజాస్వామ్యంలో అందరికీ హక్కుందని, కానీ ఆత్మీయతను మరిచి కన్న తండ్రినే విమర్శించడానికి నోరెలా వచ్చిందని కవితనుద్దేశించి ప్రశ్నించారు. కేసీఆర్‌కు హృదయం లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించేదా? అని ప్రశ్నించారు. విభేదాలు ఉండొచ్చు కానీ, వాస్తవాలు విస్మరించరాదని.. పదవులు అనుభవించి తప్పు పట్టడం సరికాదన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టే లక్ష్యం ఉండాలని, కానీ కన్నతండ్రినే విమర్శించడం చూస్తే రేవంత్‌రెడ్డి బీ టీమ్‌ను రంగంలోకి దింపినట్లు భావించాల్సి వస్తుందన్నారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను కవిత ఉపసంహరించుకోవాలని జీవన్‌రెడ్డి హితవు పలికారు.



## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ





హైదరాబాద్: తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టారు. పలువురు అధికారులను బదిలీ చేయగా.. మరికొందరికి కొత్తగా పోస్టింగులు ఇచ్చారు. ఈ మేరకు శనివారం రాత్రి సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ భవన్ ప్రత్యేక అధికారిగా సంజయ్ కుమార్‌ను నియమించారు. ఆర్అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శిగా ప్రావీణ్య, పంచాయతీ రాజ్ - గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కార్యదర్శిగా దాన కిషోర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా కృష్ణాఆదిత్య, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బి.ఎం.సంతోష్, ఇంటర్ బోర్డు డైరెక్టర్‌గా అభిలాష అభినవ్, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా జి.వి.శ్యామ్‌ప్రసాద్ లాల్ నియమితులయ్యారు.

## కేసీఆర్ మన మనిషి కాదు..
# మర మనిషి





తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ

కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం

తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం

నా చెమటను చిందించి..పోరాటం చేశా

సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు

తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు

మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం

పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు

అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా

పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత

-2లో

ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా.





2లో..

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

27 న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు

ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు

## ఆర్టీసీని బలోపేతం చేయడమే లక్ష్యం

హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. శనివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు. అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు. ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# అబద్ధాల ప్రచారంలో సజ్జల దిట్ట

అమరావతి::అబద్ధాలు ప్రచారం చేయడంలో వైసిఐ నేత సజ్జలకు ఉన్న ప్రావీణ్యం దేశంలో ఎవరికీ లేదని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అచ్చెన్నాయుడు ట్వీట్ పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అప్పుల భారంతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోందని వ్యాఖ్యానించారు. తమ గణాంకాలు ప్రస్తావించామని.. దమ్మուంటే సమాధానం చెప్పాలని సజ్జలకు సవాల్ చేశారు. వైసీపీ వైఫల్యం వల్ల 2023-24లో 143 లక్షల మెట్రిక్ టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 237 లక్షల టన్నులకు పెంచి 51శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రస్తావించారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేటాయింపులు పెంచి, సుమారు రూ.588 కోట్లతో పొగాకు, మామిడి, ఉల్లి, కోకో రైతులకు నేరుగా లబ్ధి చేకూర్చామని వివరించారు. ఉల్లి రైతులకు గతంలో ఉన్న రూ.25 వేల నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేలకు పెంచి ఆదుకున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చిస్తూ రైతులకు అనుకూల నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌లో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టామని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన రూ.881 కోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ బకాయిలను కూడా తామే చెల్లించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. ఆయిల్ పామ్ సాగులో ఏపీని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి, ఉ÷ఎంను రూ.1.52 లక్షల కోట్లకు చేర్చామని వెల్లడించారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఇంకా అబద్ధాలతో రైతులను మోసం చేయాలని చూస్తే ప్రజలే వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెబుతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్'


అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముంబై వేదికగా ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. ప్రముఖ దినపత్రిక 'ఎకనమిక్ టైమ్స్' సీఎం దార్శనికతకు, పాలనా సంస్కరణలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల కల్పన, సులభతర వాణిజ్యంలో చంద్రబాబు చూపుతున్న చొరవను కొనియాడుతూ ఎకనమిక్ టైమ్స్ ఈ అవార్డును అందించింది. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఏపీని కీలక భాగస్వామిగా మలిచినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, పేదల సంక్షేమంపై ముఖ్యమంత్రి చేసిన కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ప్రజా రాజధాని అని సీఎం అభివర్ణించారు. మరోసారి అమరావతిని నిర్మించే అవకాశం తనకు దక్కడం తన అదృష్టమని సీఎం వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ఒక ప్రపంచ స్థాయి ఐకాన్‌గా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని, నిధుల పరంగా, మౌలిక సదుపాయాల పరంగా మద్దతు లభిస్తోందని వెల్లడించారు. పేదరికం నిర్మూలన కోసం పి-4 విధానాన్ని తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి పేదల అభ్యున్నతికి కృషి చేయడమే ఈ పి-4 లక్ష్యమని వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించి, ఆ సంపదను తిరిగి పేదల సంక్షేమానికి మళ్లించేలా ఈ విధానం ఉండబోతుందని సీఎం వివరించారు. ముంబై పర్యటనలో చంద్రబాబుకు లభించిన ఈ గౌరవం ఆంధప్రదేశ్ పెట్టుబడుల ఆకర్షణకు మరింత బలాన్ని చేకూర్చనుందని అధికారులు తెలిపారు. అమరావతిపై సీఎం వ్యక్తం చేసిన విశ్వాసం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.

## జగనన్న లే ఔట్ పేరుతో భారీ అవినీతి



మచిలీపట్నం: వైసీపీ హయాంలో జగనన్న లే అవుట్ పేరుతో భారీగా అవినీతికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. నివాస యోగ్యం లేని, సముద్ర తీర భూములను కొనుగోలు చేసి పెద్దఎత్తున కమిషన్లు దండుకున్నారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో నివాస యోగ్యం లేని స్థలాలను పేదలకు కేటాయించారని.. ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆగ్రహించారు. వైసీపీ హయాంలో మచిలీపట్నంలోని కరగ్రహారం గ్రామంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసింది. 300 ఎకరాల్లో జగనన్న లే అవుట్‌ను ఏర్పాటు చేసి 16వేల ఇళ్ల స్థలాలు కేటాయించింది. కనీస సౌకర్యాలు లేకపోవటంతో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదన్నారు. శనివారం ఆ కాలనీలో పర్యటించి వసతులు, సౌకర్యాలను మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు. సెంటు స్థలంలో నిర్మించిన ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో మంత్రి రవీంద్ర మాట్లాడారు. కనీస వసతులు లేవని మంత్రి వద్ద లబ్ధిదారులు వాపోయారు. చౌడు భూములు కావడంతో పెద్ద మొత్తంలో నిర్మాణ వ్యయమైందని లబ్ధిదారులు తెలిపారు. ఈ కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిర్మాణాల కోసం ముందుకు రాకపోతే ఆ స్థలాలను వెంటనే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జగన్ హయాంలో ఈ కాలనీని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇళ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులు ముందుకు రాలేదని మంత్రి చెప్పుకొచ్చారు. రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో సౌకర్యాల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కాలనీలో కనీస వసతుల కల్పనకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ కాలనీలో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# సంస్కరణలకు ముందు.. తరవాత దేశాన్ని అధ్యయనం చేశా



ముంబై: ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూస్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొచ్చాం. ఈ పథకం ఓ గేమ్ ఛేంజర్. లక్షమంది మార్గదర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత చాలా ముఖ్యం. అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మారుతుందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టుబడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తించాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నాయని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చిన బిల్లు ఇదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కువ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బిల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సాహం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియంత్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వహణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవచ్చని. కానీ భవిష్యత్తులో జనాభాను సాధించలేమని చెప్పుకొచ్చారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5 శాతం మాత్రమే ఉందని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయించా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# కేసీఆర్ మన మనిషి కాదు.. మర మనిషి

హైదరాబాద్: తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా. జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది.

మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు.

తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

కోల్‌కతా:ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం



హైదరాబాద్: బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే



కోల్‌కతా ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ధి కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

వేగుచుక్క

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.

**పనుల్లో నాణ్యత తో పాటు వేగం అవసరం..**

**ప్రజారోగ్య శాఖ అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా భేటీ...**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



నగరంలో కొనసాగుతున్న యూజీడి, వాటర్ వర్క్స్, ఇంటింటికి నల్లా కనెక్షన్లు తదితర పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజారోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులో వేగం పెంచాలని సూచించారు. అలాగే ఇంటి నుంచి డ్రైనేజీకి అనుసంధానం చేసే పైప్ లైన్ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనిచేసే బృందాల సంఖ్యను పెంచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో మొత్తం 91 కిలోమీటర్ల యూజిడి పనులు మంజూరైతే ఇప్పటివరకు సుమారు 30 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మరింత వేగంగా పనులు కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే అమృత్ 2 పథకం కింద 19 వాటర్ ట్యాంక్ లు మంజూరయ్యాయన్నారు. ఇందులో పలు ట్యాంక్ లు ఆయా దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అర్సపల్లి సమీపంలోని రామర్తి చెరువు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పనిపై అధికారులు శ్రద్ధ వహించాలని సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనుల్లో పురోగతి వేగంగా సాధించాలని తెలిపారు. పలుచోట్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, వాటిపై ప్రత్యేకంగా దృష్టి సాధించాలని పేర్కొన్నారు. తొందర్లోనే తాను పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తానని అధికారులతో చెప్పారు. సమావేశంలో ప్రజారోగ్య శాఖ డీఈ నగేష్, ఏఈ లు వీణ, శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.

# మంచాల ట్రస్ట్" సేవలు మరింత విస్తృత పరుస్తాం.









**- చైర్మన్ మంచాల జ్ఞానేందర్ వెల్లడి. ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులకు టోపీల పంపిణీ.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

"మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్" సేవలు మరింత విస్తృత పరుస్తాం అని చైర్మన్ మంచాల జ్ఞానేందర్ వెల్లడించారు. నిజామాబాదు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో శనివారం మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ మాట్లాడుతూ, ఎండల్లో సైతం విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని టోపీలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని ఇక మీదట సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే మాట్లాడుతూ, జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్లో టోపీలను పంపిణీ చేసినందుకు మంచాల జ్ఞానేందర్ కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజు, టోపీల పంపిణీకి సహకారమందించిన ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు తోడుగా "సెక్యూరిటీ కౌన్సిల్"..





**ప్రభుత్వం స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలి..**

**ఎన్ఎస్సీ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ధన్ పాల్...**

**కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

యువత, క్రీడాకారులు వేసవిలో చెడు అలవాట్ల బారిన పడకుండా నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆయా క్రీడాంశాల్లో ప్రీమియర్ లీగ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చొరవతో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కేవలం పోలీసులే కాకుండా సేవా భావం కలిగిన ప్రముఖులను కౌన్సిల్లో చోటు కల్పించి ముందుకు సాగడం మంచి పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడాంశాల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. నిజామాబాద్ లో సింథటిక్ ట్రాక్ తో కూడిన స్టేడియం నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. గత సంవత్సరమే హామీ ఇచ్చినా.. ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభం కాలేదన్నారు. స్టేడియం నిర్మాణానికి కేంద్ర



ప్రభుత్వ సహకారం కూడా అందేలా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. శిక్షకులు లేకున్నా, పూర్తి సౌకర్యాలతో స్టేడియం లేకున్నా అనేక క్రీడాంశాల్లో జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మేయర్ ఉమారాణి, నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అడిషనల్ డిసిపి శుభం ప్రకాష్, కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కవిత రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కాకతీయ రజనీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ తో..

## మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 25**

: నిజామాబాద్ జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో శనివారం ఆయన ఛాంబర్లో భేటీ అయ్యారు. జిల్లా డీఎంఏసీ సభ్యులను పరిచయం చేసుకుని, వారికి సభ్యత్వ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓకు అనుగుణంగా అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. త్వరలోనే కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా ఆక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, డీఎంఏసీ సభ్యులు ఏ.నర్సింలు, ఆర్.భూపతి, జి. సాయి ప్రసాద్, సీ.హెచ్.జాన్సన్, ఎంఏ. మాజిద్, కే.రాందయానంద్, ఎండీ.గౌస్, ఎల్. బాల్ కుమార్, ఎస్. శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేటి నుండి జన గణన స్వీయ నమోదు ప్రక్రియ

**నిజామాబాద్, ఏప్రిల్ 25**



: జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజలు అందరూ జన గణన స్వీయ నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జన గణన స్వీయ నమోదు కోసం ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు. ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ఎవరికి వారు జన గణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భారత ప్రభుత్వం జన గణన -- 2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని అన్నారు. మొదటి దశలో మే 11 నుండి జూన్ 09వ తేదీ వరకు ఇండ్ల గణన చేస్తారని కలెక్టర్ వివరించారు. రెండవ దశలో 2027 ఫిబ్రవరి 09వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనాభా గణన, కుల గణన ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 26 నుండి స్వీయ గణన (రాజూఖీ-జుఅబఎవతీఖ్ఱశీఅ) ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇండ్ల గణన కోసం 11.05.2026 నుండి 09.06.2026 వరకు మీ ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. జన గణన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా స్వీయ నమోదు చేసుకుని, ఇండ్ల గణనకు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో సాక్ష్యాధారాల సేకరణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా మరో కీలక వ్యక్తికి నోటీసులు జారీ చేసింది. యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టీటీడీ మాజీ సభ్యులైన కె. శివకుమార్ ఈ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ విచారణను ఎదుర్కోనున్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక సమాచారం సేకరించేందుకు శివకుమార్‌కు అధికారులు నోటీసులు పంపారు. మే 28వ తేదీన విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ విచారణ జరగనుందని సిట్ అధికారులు తెలిపారు. కేసీఆర్ హయాంలో రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీల ఫోన్లను ట్యాపింగ్ చేశారనే ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్ట్ కాగా, తాజాగా సాక్షుల విచారణలో భాగంగా శివకుమార్‌ను పిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్యాపింగ్ బాధితుల్లో శివకుమార్ పేరు ఉందా..? లేదా..? దీనికి సంబంధించిన ఇతర వివరాలు ఏమైనా ఆయనకు తెలుసా..? అనే కోణంలో అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను వేదికగా చేసుకుని జరుగుతున్న ఈ విచారణ, ఈ కేసును మరింత సమగ్ర సమాచారాన్ని ఛేదించే దిశగా ఈ విచారణ సాగనున్నట్లు తెలుస్తోంది. మే 28వ తేదీన శివకుమార్ ఇచ్చే స్టేట్‌మెంట్ ఈ కేసులో ఎవరి పాత్రను బయటపెడుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# చెంచులక్ష్మి ఆశిస్సులతోనే తమ కార్యక్రమాలు

నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి వారసులుగా తాము ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహాస్వామి ఆశీస్సులతో రాజకీయాలు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ కుటుంబ సభ్యులు ఈ ఆలయ బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం నెల్లూరు జిల్లాలోని చెంచులక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ అమ్మవారికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రఘురామకృష్ణరాజు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. తాము ఏ కార్యక్రమం తలపెట్టిన అమ్మవారి ఆశీసులతోనే చేస్తామని తెలిపారు. స్వర్గీయ ఏసీ సుబ్బారెడ్డి ఈ ఆలయ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారని ప్రస్తావించారు. తమ కుటుంబానికి అత్యంత ముఖ్యమైన దేవత చెంచామ్మ అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా చెంచమ్మ అమ్మవారిని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు మొక్కుతున్నారని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తెలిపారు. ఈ దేవతను దర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు అమ్మ అశీసులు ఉండాలని కోరుకుంటున్నానని రఘురామ అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ ఇంటి దైవం ఆదిలక్షి చెంచులక్ష్మి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ నేత బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. నరసింహ స్వామి సమేత చెంచులక్ష్మి అమ్మ వారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. అత్యంత విశిష్టత కలిగిన అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

# అమిత్ షాపై లీగల్ కేసు వేస్తాం

కోల్‌కత: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రచారంలో రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన హింసాత్మక వ్యాఖ్యలపై లీగల్ కేసు వేయనున్నట్టు పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ తెలిపారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు ముగిసిన తర్వాత టీఎంసీ కార్యకర్తలను 'తలకిందులుగా వేలాడదీస్తాం' అంటూ అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఒక హోం మంత్రి స్థాయికి తగవని, ఇలాంటి దురుసు పోగడలతో బెంగాల్ ఓటర్ల మనసులు గెలుచుకోలేరని అన్నారు. ఎన్నికల తర్వాత జనాలను తలకిందులుగా వేలాడదీస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లు బెంగాల్‌లో ఎప్పటికీ గెలవలేరు' అని మమత అన్నారు. ఆరంబాగ్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, 29న ఆరాంబాగ్ ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే మే 5వ తర్వాత వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. 'దీదీ గూండాలను నేను హెచ్చరిస్తున్నాను. 29న ఇళ్ల నుంచి బయటకు రాకండి.

# మెక్సికోలో వారణాసి సందడి

?

భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపురాజమౌళి వీడియో వైరల్ భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'.



ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపో యినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది. నిర్మాతలలో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఈ ఈవెంట్‌కు హాజరై, అక్కడ వారణాసికి సంబంధించిన ఒక స్పెషల్ 'ప్రీ గ్లింప్స్'ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజమౌళి పంపిన వీడియో మెసేజ్ ఇప్పుడు గ్లోబల్ వైడ్‌గా వైరల్ అవుతోంది.

# రుక్మిణి వసంత్ స్టన్నింగ్ లుక్



తన సహజ సిద్ధమైన నటనతో, క్యూట్ లుక్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకున్న ఈ కన్నడ బ్యూటీ, తాజాగా సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.సౌత్ సినిమా ఇండస్ట్రీలో ఇప్పుడు ఎక్కడ చూసినా రుక్మిణి వసంత్ పేరే వినిపిస్తోంది. తన సహజ సిద్ధమైన నటనతో, క్యూట్ లుక్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకున్న ఈ కన్నడ బ్యూటీ, తాజాగా సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అదిరిపోయే రెడ్ గౌన్‌లో ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, దేవకన్య దిగివచ్చిందా అన్నట్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతూ ఫ్యాన్స్‌కు కనువిందు చేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. జీక్యూ ఇండియా ఈవెంట్‌లో మెరిసిన తార: తాజాగా ముంబైలో జరిగిన 'జీక్యూ ఇండియా మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ యంగ్ ఇండియన్స్ 2026' వేడుకలో రుక్మిణి వసంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కోసం ఆమె ప్రముఖ డిజైనర్లు శాంతను మరియు నిఖిల్ రూపొందించిన కస్టమ్ రెడ్ సీక్విన్డ్ గౌన్‌ను ధరించారు. ఈ డ్రెస్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు అయింది. ఇక స్వీట్‌హార్ట్ నెక్ లైన్, క్లాసిక్ కార్సెట్ స్టైల్ బాడీస్ మరియు మెరిసే పూసల పనితనంతో ఉన్న ఈ డ్రెస్ రుక్మిణికి ఒక రాయల్ లుక్‌ను ఇచ్చింది.ఈ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ రుక్మిణి తన మనసులోని మాటలను పంచుకున్నారు. "ఈ రాత్రికి నేను రెడ్ డ్రెస్ వేసుకున్నాను.. ఎంతో అద్భుతంగా పనిచేస్తున్న వ్యక్తుల మధ్య ఆ గదిలో ఉండటం చాలా ఆనందంగా ఉంది. అక్కడ అందరినీ చూస్తుంటే కాస్త భయం, మరికాస్త ఆశ్చర్యం కలిగాయి.. కానీ వీటన్నిటికంటే ముందు కృతజ్ఞతా భావంతో నా మనసు నిండిపోయింది" అంటూ పోస్ట్ చేశారు. ఇక ఆమె చేసిన ఈ ఎమోషనల్ కామెంట్స్ చూసి నెటిజన్లు ఆమె వినయానికి ఫిదా అవుతున్నారు. బెంగుళూరు నుంచి లండన్ దాకా ప్రయాణం: రుక్మిణి వసంత్ కేవలం అందగత్తె మాత్రమే కాదు, నటనలో మంచి శిక్షణ పొందిన నటి. బెంగుళూరుకు చెందిన ఈమె లండన్‌లోని ప్రఖ్యాత 'రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమాటిక్ ఆర్ట్స్'లో నటనలో పట్టా పొందారు. 2019లో 'బీర్బల్ ట్రైలాజీ'తో కెరీర్ మొదలుపెట్టి, 2023లో వచ్చిన 'సప్త సాగరదాచే ఎల్లో' చిత్రాలతో భారీ పాపులారిటీ సంపాదించారు. ఆ సినిమాలో ఆమె నటనకు ఫిలింఫేర్ క్రిటిక్స్ అవార్డు కూడా దక్కడం విశేషం. ప్రస్తుతం రుక్మిణి వసంత్ సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ అయిపోయారు. కన్నడలో 'కాంతార చాప్టర్ 1' వంటి భారీ ప్రాజెక్టులోనటించి మంచి సక్సెస్ అందుకున్నారు. ఇక తెలుగు మరియు తమిళ భాషల్లో కూడా క్రేజీ ఆఫర్లు అందుకుంటున్నారు.



# సతీ లీలావతిగా వస్తున్న లావణ్య త్రిపాఠి

టాలీవుడ్ ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మళ్లీ సినిమాలతో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. చాలాకాలం తర్వాత ఆమె నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మెగా హీరో వరుణ్ తేజ్‌తో వివాహం, అనంతరం ఓ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత విడుదల అవుతున్న ఈ సినిమా కావడంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి)' వంటి యూత్‌ఫుల్ చిత్రాలతో గుర్తింపు పొందిన ఆయన, ఈసారి ఒక రొమాంటిక్ రిలేషన్‌షిప్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లావణ్య త్రిపాఠి సరసన దేవ్ మోహన్ హీరోగా నటించగా, వీరిద్దరూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ సినిమా కుటుంబ బంధాలు, దాంపత్య జీవితం, వాటిలో వచ్చే సంఘర్షణలను వినోదాత్మకంగా చూపించనుందని నిర్మాత నాగమోహన్ తెలిపారు.

హాస్యం, భావోద్వేగాలు కలగలిసిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'యూ' సర్టిఫికేట్‌ను పొందింది. మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు నరేష్ వీకే, కమేడియన్ సప్తగిరి, తమిళ హాస్యనటుడు వీటీవీ గణేష్, రాజేంద్రన్, జాఫర్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించగా, సినిమాటోగ్రఫీని బినేంద్ర మీనన్ నిర్వహించారు. ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య తీసుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన లభించగా, త్వరలోనే ట్రైలర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. మొత్తానికి, 'సతీ లీలావతి'తో లావణ్య త్రిపాఠి సక్సెస్‌ఫుల్ రీఎంట్రీ ఇస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.





# మాయన్ నాగరికత అంటే ఇష్టం

హైదరాబాద్ షెడ్యూల్ ముగియడంతో షూటింగ్‌కు చిన్న గ్యాప్ దొరికింది. కానీ రాజమౌళి మాత్రం మహేష్ బాబుకు విశ్రాంతి ఇవ్వకుండా నేరుగా ఆయనను విదేశాలకు పంపించారు. త్వరలోనే 'వారణాసి' తదుపరి షెడ్యూల్ అంటార్కిటికాలోని కఠినమైన మంచు గడ్డల మధ్య జరుగుతుండడంతో అక్కడి మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలకు మహేష్ బాబు శరీరం అలవాటు పడేలా, ప్రస్తుతం ఆయనకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారట. ఎక్కడా టైమ్ వేస్ట్ కాకూడదని జక్కన్న పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. మంచు కొండల్లో చేసే సాహసోపేతమైన పోరాట సన్నివేశాల కోసం మహేష్ ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీపై కూడా వర్క్ చేస్తున్నారు. అడ్వెంచర్ అంటే ఇలా ఉండాలని రాజమౌళి చూపిస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో నటిస్తున్నారు. విలక్షణ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నారు. ఆగస్ట్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి పెట్టాలని టీమ్ లక్ష్యంగా పెట్టుకుంది. 2027 ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న వారణాసి భారతీయ సినిమా సత్తాను గ్లోబల్ మార్కెట్‌లో మరోసారి చాటడం ఖాయంగా కనిపిస్తోంది. జక్కన్న మార్క్ గ్రాఫిక్స్, కీరవాణి సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లడం గ్యారెంటీ. నేను 25 ఏళ్ల నుంచి సినిమాలు చేస్తున్నా. మనం ఎంతో కష్టపడి తెరకెక్కించిన చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తే ఆ ఆనందం మాటల్లో చెప్పలేం. మీరంతా 'ఆర్ఆర్ఆర్'ను ఆదరించినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు. 'నాటు నాటు' పాటకు ప్రపంచమంతా కాలు కదిపింది. ఆ మూమెంట్స్ చూసినప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. నేను సినిమాలు ఎందుకు తీస్తున్నానో అప్పుడే అర్థమైంది' అని రాజమౌళి తెలిపారు.

బాహుబలిలో అదే అనుసరించా వారణాసి కోసం మహేశ్ బాబు కష్టపడుతున్నారు మాయన్ నాగరికత.. వారి కట్టడాలు.. ఎప్పుడూ నన్ను విస్మయానికి గురిచేస్తూనే ఉంటాయి. 'బాహుబలి' సినిమాలో చూసిన మాహిష్మతి నగరం, అందులోని సిటీ సెంటర్ ఆ అద్భుతమైన సింహాసనం.. వీటన్నిటికీ మెక్సికోలోని ప్రసిద్ధ చిచెన్ ఇట్జా పిరమిడ్లే ఇన్‌స్పిరేషన్‌గా నిలిచాయని, రాజమౌళి తన గత చిత్రాల్లోనే ఈ మెక్సికన్ ఆర్కిటెక్చర్ నుంచి స్ఫూర్తి పొందానని ఈ వీడియోలో తొలిసారి బయటపెట్టారు. ఇక ఇండియన్ మైథాలజీని, గ్లోబల్ స్టాండర్డ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో కలిపి ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించిన వారణాసి ప్రీ గ్లింప్స్‌కు అక్కడి ఆడియెన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమా మేకింగ్ హాలీవుడ్ రేంజ్‌లో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక మరోవైపు 'వారణాసి' కోసం మహేష్ బాబు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం